బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలి

ఎమ్మెల్సీ కవితకు మద్దతు ప్రకటిస్తున్న నాయకులు

వంగూరు, జూన్ 22: రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజ ర్వే షన్లు కల్పించాలని బీఆర్ఎస్ నేత, బీసీ మహాసభ వ్యవస్థాపక అధ్య క్షుడు కొమ్ము శ్రీనివాస్ అన్నారు. ఇందుక ను గాంగా మండలంలోని తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో జూలై 17న నిర్వ హించే రైలు రోకోకు బీసీ మహాసభ మద్దతు ఇస్తున్నట్లు ఆదివారం హైదరాబా ద్‌లో తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కవితను కలిసి మద్దతు ఇస్తు న్నట్లు రాతపూర్వకంగా అంద జేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి డిక్లరేషన్ అమలు చేయాలని, బీసీ బిల్లును అమో దించేలా రాష్ట్ర ప్రభుత్వం కేంద్రంపై ఒత్తిడి తీసుకుని రావాలన్నారు. 42 శాతం రిజ ర్వేషన్లు ప్రకటించిన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని కోరారు. కార్యక్రమంలో రాష్ట్ర నాయ కులు అనిల్, కొప్పు మహేశ్, నరేశ్ ముది రాజ్, నరేషా చారి, శ్రీధర్‌జీ పాల్గొన్నారు.

ఆశవర్కర్ కుటుంబాన్ని ఆదుకోవాలి

దేవి కుటుంబాన్ని పరామర్శిస్తున్న ఆశవర్కర్లు

అచ్చం పేట, జూన్ 22: ఆశవర్కర్ దేవి విధులు ముగిం చుకొని తిరిగి ఇంటికి వస్తున్న సమయంలో బైక్‌మీద నుంచి ప్రమాదవశాత్తు జారిపడి మృతిచెందిన దేవి కుటుంబాన్ని ప్రభుత్వం అన్నివిధాలా ఆదు కోవాలని ఆశ వర్కర్ వర్కింగ్ ప్రెసిడెంట్ రజిత డిమాండ్ చేశారు. మండలంలోని పెద్దతం డాకు చెందిన దేవి కుటుంబాన్ని పరామర్శిం చారు. అనంతరం ఆమె మాట్లా డుతూ.. ఆశవర్కర్లు గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు అం దుబాటులో ఉంటూ వైద్య సే వలు అందిం చడం జరుగుతుందని తెలిపా రు. కనీసం ఇలాంటి అను కొని ప్రమాద ఘ టనలో మృతిచెందితే బీమా, ఉద్యోగ భద్ర త లేకపోవడం దురదృష్టకరమని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఆశవర్కర్ల పట్ల సానుకూల దృక్పథంతో ఆలోచిం చాలని కో రారు. ఆశవర్కర్లు నిర్మల, సాయిలీల, రోజా, సావిత్రి, సైదమ్మ, నిర్మల, రాము లమ్మ, లక్ష్మమ్మ పాల్గొన్నారు.

క్రీడలతోనే మానసిక ఉల్లాసం

క్రీడాకారులకు సర్టిఫికెట్స్, మెడల్స్ అందిస్తున్న డాక్టర్ స్వాములు

కల్వకుర్తి రూరల్, జూన్ 22: క్రీడలతో శారీరక మాన సికోల్లాసంతో పాటుగా వారికి మంచి భవి ష్యత్ ఉంటుందని పట్టణ వ్యాపారవేత్త సంతోష్ అన్నారు. ఆదివారం పట్ట ణంలోని జెడ్పీ బాలుర ఉన్నత పాఠశా లలో జిల్లా అథ్లెటిక్స్ అసో సియేషన్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు డాక్టర్ విజేందర్ యా దవ్, డాక్టర్ స్వాములు ఆధ్వర్యంలో జిల్లా స్థాయి బాలబాలికల అథ్లెటిక్స్ క్రీడాకారుల ఎంపిక నిర్వ హించారు. ఈ కార్యక్రమానికి ఆయన హాజరై క్రీడాకారులను పరి చయం చేసుకుని పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చిన్న వయస్సు నుంచి పిల్లలకు క్రీడలలో ప్రోత్స హిం చడం ద్వారా వారిలో క్రమ శిక్షణ, ఆరో గ్యం తోపాటుగా క్రీడలపై ఆసక్తి పెంచుకుం టారన్నారు. క్రీడల్లో విజయం సాధిం చి వారిని స్ఫూర్తిగా తీసుకుని రాణించాలన్నా రు. జిల్లా స్థాయికి ఎంపికైన క్రీడాకారులు రాష్ట్ర స్థాయికి, జాతీయ స్థాయిలో తమ సత్తాను చాటాలన్నారు. ఈ సందర్భంగా బాలబాలికలకు రన్నింగ్, లాంగ్ జంప్, కిడ్స్ జావలిన్ అండర్ 8, 10, 12 విభా గాల్లో ఎంపిక చేశారు. అనంతరం ఎంపికైన వారిని సర్టిఫికెట్లు, మెడల్స్‌ను అంద జేశా రు. కార్యక్రమంలో జిల్లా కబడ్డీ అసో సియే షన్ ఉపా ధ్య క్షుడు మ్యాకల శ్రీనివాసులు, క్రీడాకారుడు రాజు, అంజయ్య ఉన్నారు.

పెద్దాపూర్‌లో బస్‌షెల్టర్ నిర్మించాలి..

బస్ షెల్టర్ లేకపోవడంతో వర్షంలోనే నిల్చున్న ప్రయాణికులు

వెల్దండ, జూన్ 22: మండలంలోని పెద్దాపూర్‌లో హైదరాబాద్–శ్రీశైలం జాతీయ రహదారిపై బస్ షెల్టర్ నిర్మిం చాలని గ్రామస్తులు కోరు తున్నారు. గతంలో ఇక్కడ నిర్మిం చిన బస్‌షెల్టర్‌ను రహదారి నిర్మా ణంలో భాగంగా తొలగిం చాలని, తిరిగి నిర్మించలేదని గ్రామస్తులు ఆరో పిం చారు. ఏండ్లు గడుస్తున్నా బస్ షెల్టర్ నిర్మా ణానికి నోచుకోవడం లేదని గ్రామ స్తులు ఆరో పిం చారు. పెద్దాపూర్, చెర్కూర్, కుప్పగండ్ల, కలిమిరాళ్ల తండాల ప్రజలు నిత్యం హైదరాబాద్, కల్వకుర్తి, ఆమన గల్లు పట్ట ణాలకు వెళ్లేందుకు బస్ షెల్టర్ వద్దకు వస్తుం టారన్నారు. అధికా రులు, ప్రజా ప్రతినిధులు తమ సమస్య పరిష్కరిం చడం లేదని ప్రయా ణికులు, గ్రామస్తులు ఆరో పిం చారు. వెంటనే బస్ షెల్టర్ నిర్మిం చాలని డిమాండ్ చేస్తున్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

తిమ్మా జీపేట, జూన్ 22: మండలం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1991–92వ బ్యాచ్‌లో పదోతరగతి చది విన విద్యార్థులంతా ఆదివారం ఆత్మీయ సమ్మే ళాన్ని నిర్వ హిం చారు. ఎది డేపల్లిలో నిర్వ హిం చిన ఈ కార్య క్రమంలో దాదాపు 50 మందికి పైగా హాజరై ఆనందంగా గడి పారు. గత అను భవాలు, ప్రస్తుతం చేస్తున్న పనుల గురించి పరస్పరం తెలు సుకున్నారు. ఈ సందర్భంగా గతంలోని పాఠాలు బోధిం చిన గురు వులను సన్మా నిం చారు. సమా జానికి గుర్తుగా మెమెం టోలు అంద జేశారు. కార్య క్ర మంలో పూర్వ విద్యార్థులు రఫీక్ ఉర్ర హే మాన్, నర్వ రఘు, శ్రీనివాస్ గౌడ్ తదిత రులు పాల్గొన్నారు.

1991–92వ బ్యాచ్ పూర్వ విద్యార్థులు

బీటీపనులు ప్రారంభమయ్యేనా..?

- *రోడ్డు విస్తరణలో జాప్యం*
- *రాకపోకలకు అవస్థలు పడుతున్న ప్రజలు*

నాగులపల్లిలో నిలిచిన బీటీ పనులు

కోడేరు, జూన్ 22: మండల కేంద్రమైన కోడేరు నుంచి నాగులపల్లి వరకు బీటీ రోడ్డు నిర్మాణం పనులు నిలి చిపోవ డంతో రాక పోకలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు ప్రజలు వాపోతున్నారు. రెండేళ్ల కిందట కోడేరు నుంచి నాగులపల్లి గ్రామం వరకు బీటీ రోడ్డు నిర్మాణం పనుల కోసం ప్రభుత్వం రూ. 7.15 కోట్లు మంజూరు చేసింది. ఈ నిధులతో పనులు దక్కించుకున్న కాంట్రాక్టర్ నాగులపల్లి నుంచి కొంత వరకు పనులు పూర్తి చేసి బీటీ రోడ్డు వేశారు. అయితే కోడేరు శివారునుంచి కోడేరు మండల కేంద్రం వరకు కంకర వేసి వదిలేశారు. 15రోజుల కిందట కోడేరు సాయికుంట సమీపంలో నుంచి కోడేరు వరకు ఉన్న రోడ్డును చదును చేసి మట్టి వేశారు. వారం రోజులపాటు పనులు చేసి అసంపూర్తిగా మధ్యలోనే ఆపేశారు. దీంతో ఆర్టీసీ డ్రైవర్లు, ద్విచక్రవాహన దారులు తీవ్ర ఇబ్బం దులు పడు తున్నారు. అసలే వర్షాకాలం కావడంతో చిన్నపాటి వర్షానికే రోడ్లంతా బురదమయంగా మారి వాహనాల రాక పోకలకు తీవ్ర ఇబ్బందిగా మారిందని ప్రజలు పేర్కొం టు న్నారు. దీనికి తోడు విద్యాసంస్థలు ప్రారంభం కావడంతో మండలంలోని వివిధ గ్రామాలనుంచి వందల సంఖ్యలో విద్యార్థులు కోడేరుకు వస్తుం టారు. ఉదయం సాయంత్రం వేళల్లో వీరి అవస్థలు అన్నీ ఇన్నీ కావు. ఈ రోడ్డు నిర్మాణం పనులు గత ఏడాది పూర్తి చేయాల్సి ఉన్నా సదరు కాంట్రా క్టర్ నిర్లక్ష్యంతో ఆగుతూ సాగుతూ వస్తున్నాయని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆగిపో యిన పనులను వెంటనే మొదలు పెట్టించి రవాణా సౌకర్యం కల్పించాలని మండల ప్రజలు కోరుతున్నారు. ఈ విషయమై ఆర్‌అండ్‌బీ డీఈ రమాదేవిని వివరణ కోరగా.. మెటల్ కొరత ఉన్నం దున మధ్యలోనే పనులను ఆపేశారని త్వరలోనే తిరిగి పనులను ప్రారం భిస్తామన్నారు.

రైతుల ఖాతాల్లో 372 కోట్ల భరోసా: కలెక్టర్

నాగర్‌కర్నూల్, జూన్ 22: ప్రభుత్వం రైతులకు పెట్టుబడి సాయం కింద అందిస్తున్న రైతు భరోసా ఇప్పటి వరకు రూ. 372 కోట్ల ఆదివారం వరకు రైతుల ఖాతాలో జమ అయ్యాయని కలెక్టర్ బదావత్ సంతోష్ ప్రకటనలో తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 2,89,015 మంది రైతుల ఖాతాల్లో 372.215 కోట్లు నేరుగా వారి ఖాతాల్లో జమ అయ్యాయని తెలిపారు. రానున్న రోజుల్లో మరింత మంది రైతులకు ఈ పథకం ప్రయోజనాలు అందేలా చర్యలు తీసుకుంటామని వెల్లడించారు.

ఆర్థికసాయం అందజేత

ఆర్థికసాయం అందజేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

బిజినేపల్లి, జూన్ 22: మండలంలోని వడ్డెమాన్ గ్రామానికి చెందిన వెంకటయ్య చని పోవడంతో గ్రామ బీఆర్ఎస్ నాయకులు విష్ణువర్ధన్‌రెడ్డి, రాజేశ్‌కుమార్ ఆది వారం అతడి కుటుంబాన్ని పరామర్శించారు. భౌతిక కాయం వద్ద నివాళులర్పించారు. అనంతరం బాధిత కుటుంబాన్ని ఓదార్చి రూ.5 వేల ఆర్థికసాయం అంద జే శారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ ఊశన్న, సత్యం, చిరంజీవి, అంజి తదితరులు ఉన్నారు.

వంగూరులో..

ఆర్థిక సాయం అందజేస్తున్న బీఆర్ఎస్ నేతలు

వంగూరు, జూన్ 22: మండల కేంద్రానికి చెందిన నాయిని నర్సమ్మ (72) అనారోగ్యంతో బాధపడుతూ ఆదివారం మృతి చెందింది. విషయం తెలుసుకున్న జిల్లా బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి వేనేపల్లి గణేశ్‌రావు, మాజీ సర్పంచ్ లావణ్య ఎల్లాగౌడ్ మృతురాలు కుటుంబాన్ని ఓదార్చి రూ.5వేలు ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో నాయకులు జంగయ్య, బాలస్వామిగౌడ్, బుచ్చిరాములు, రమేశ్, శివకుమార్, శ్రీశైలం, కోటయ్య, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

మొక్కలు నాటి పర్యావరణాన్ని సంరక్షించాలి

రామాలయంలో మొక్కలు నాటిన భజరంగ్ దళ్ నాయకులు

కొల్లాపూర్ రూరల్, జూన్ 12: పట్టణ కేంద్రంలోని ఆదివారం రామాలయంలోని పట్టణ భజరంగ్ దళ్ నాయకుడు పురేందర్ ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా గో సంరక్షణ సంయోజక్ సురేశ్ మాట్లా డుతూ.. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంర క్షిం చాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. కార్యక్ర మంలో పట్టణ సంయోజక్ భరత్, భజరంగ్ దళ్ కార్యక ర్తలు మహేశ్, రవి, వెంకటయ్య, గణేశ్ పాల్గొన్నారు.

వక్ఫ్ బిల్లును ఉపసంహరించుకోవాలి

మాట్లాడుతున్న ఎండీ సలీం తదితరులు

నాగర్ కర్నూల్ రూరల్, జూన్ 22: మైనార్టీల హక్కులను కాలరాసే విధంగా కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన వక్ఫ్ బిల్లును వెంటనే ఉపసంహరిం చకోవాలని అవాజ్ జిల్లా కన్వీనర్ ఎండీ సలీం డిమాండ్ చేశా రు. ఆదివారం జిల్లా కేంద్రంలోని సీఐటీ యూ కార్యాలయంలో ఆయన మాట్లాడు తూ.. వక్ఫ్ చట్టం 1995ను చేసి దర్గాలు, మసీదులను సులు వూ ఆక్ర మించే విధ గా కేంద్ర ప్రభుత్వం సవరణలు చేసి కుట్రలు పన్నుతుందన్నారు. రాష్ట్రంలో 77వేల ఎక రాల వక్ఫ్ భూములు ఉంటే, అందులో 55 వేల ఎకరాల భూ ములు ఆక్రమ ణకు గుర య్యాయంటే బోర్డుకున్న అధికారా లు ఎంత బల హీనంగా ఉన్నాయో అర్థమ వుతుందన్నారు. అలాంటి చట్టాన్ని మ రింత బల హీనపరిచేం దుకు కేంద్రం పూనుకుందని దుయ్య బట్టారు. వక్ఫ్‌బోర్డుకు దేవాదయ బోర్డు మాదిరిగా జ్యుడిషి యల్ అధికారాలు లేవని, కావాల నే కేంద్రం దుష్ప్రచారం చేస్తుందని, ఉన్న అర కొర అధికారాలను కుదించడా నికి ప్రయత్నిస్తుందని ఆరో పిం చారు. దీన్ని ప్రజలు ప్రజాస్వామి కవా దులు వ్యతిరేకిం చాలని కోరారు. కార్యక్రమంలో అడ్వ కేట్ మహమ్మద్ హమీద్, ముస్లిం హక్కుల పోరాట సమితి నాయకులు ఎండీ నిజాం, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయ సర్వీస్ రూల్స్‌పై శిక్షణ

కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎస్టీయు సంఘ రాష్ట్ర నాయకులు

నాగర్‌కర్నూల్ రూరల్, జూన్ 22: ఉపా ధ్యాయ యూని యన్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఉపా ధ్యాయ సర్వీస్ రూల్స్ నిబం ధనలపై ఒక రోజు శిక్షణ కార్యక్రమాన్ని తెలకపల్లి మండలంలోని కేకే రెడ్డి హైస్కూల్‌లో ఎస్టీయూ జిల్లా అధ్య క్షుడు ఎస్ మురళి అధ్య క్షతన నిర్వహించారు. ఈ కార్యక్ర మానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర అధ్య క్షుడు ఎం పర్వత రెడ్డి, ప్రధాన కార్యదర్శి సదానందం గౌడ్ హాజరై మాట్లా డారు.. ఉపాధ్యాయులకు మొట్ట మొదటగా సర్వీస్ పెన్షన్ సాధించిన సంఘం ఎస్టీయూ అన్నా రు. అదేవి ధంగా పే రివిజన్ కమిషన్ ఏర్పాటుచేసి ఉపాధ్యా యులకు 19 రకాల స్కేల్స్‌ను, కేంద్రం వలే రాష్ట్ర ప్రభుత్వ ఉద్యో గులకు ప్రతి ఆరు నెల కొసారి కరువు భత్యాన్ని కల్పిం చడం లోను, అప్రెం టిస్ విధానాన్ని రద్దు చేయడంలోను సంఘం ప్రముఖ పా త్ర పోషిం చిందన్నారు. ఇంకా, హెల్త్ కార్డుల విషయంలోను, 317 జీవో అమలులో నష్ట పోయిన ఉపా ధ్యా యులకు న్యాయం జరిగే విధంగా ప్రభుత్వంతో మాట్లాడినట్లు తెలిపారు. కార్యక్ర మంలో రాష్ట్ర ఆర్థిక కార్యదర్శి ఆట సైదయ్య, అసో సియేట్ అధ్య క్షుడు హన్మంత్ రెడ్డి, అదనపు ప్రధాన కార్యదర్శి ఈశ్వర్, జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీధర్‌రావు, రాష్ట్ర నాయ కులు సతీశ్, రఘురాం రెడ్డి, లక్ష్మణరావు, రమేశ్, జహంగీర్ పాషా, జిల్లా బాధ్యులు మధుసూదన్ రెడ్డి, కరు ణాకర్ రెడ్డి, బాలస్వామి, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

ఇండ్లు కోల్పోయిన బాధితులను ఆదుకుంటాం

మాట్లాడుతున్న మాజీ జెడ్పీటీసీ వెంకట్‌గౌడ్

చారకొండ, జూన్ 22: ఇండ్లు కోల్పోయిన బాధితులకు అన్ని విధాలుగా ప్రభుత్వం ఆదుకుంటుందని మాజీ జెడ్పీ టీసీ వెంక ట్‌గౌడ్, స్థానిక నేతలు బాల్‌రాం గౌడ్, నర్సిం హ రెడ్డి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో ఏర్పాటుచే సిన సమావేశంలో వారు మాట్లా డారు. బాధితులకు ఇంటిస్థలం తో పాటు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసేందుకు ఎమ్మెల్యే వంశీకృష్ణ దృష్టికి తీసుకెళ్లి బాధితులకు న్యాయం చేస్తామని చెప్పారు. కార్యక్రమంలో నాయకులు సిదార్థరెడ్డి, వెంకట య్య గౌడ్ శివ, వెంకటయ్య పాల్గొన్నారు.

24న ఆర్టీసీ ఉద్యోగుల మహాసభ

కార్యక్రమంలో పాల్గొన్న డీఎం యాదయ్య, ఇతర నాయకులు

నాగర్ కర్నూల్ రూరల్, జూన్ 22: ఉమ్మడి జిల్లాలోని అన్ని ఆర్టీసీ డిపోల ఉద్యో గ్తులకు ఈ నెల 24న హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో 8వ రాష్ట్ర మహాసభ నిర్వ హిం చను న్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతి థులుగా మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ చీఫ్ విప్ ఐలయ్య, ఆర్టీసీ మేనేజింగ్ డైరెక్టర్ సజ్జనర్, సంస్థ ఎగ్జిక్యూటీవ్ డైరెక్టర్లు, పలువురు మంత్రు లు, ఎమ్మె ల్యేలు అధికారులు మహాసభకు విచ్చే యుచున్నారని తెలిపారు. మహబూ బ్‌నగర్ రీజి యన్‌లోని ఉద్యో గులు అధిక సంఖ్యలో పాల్గొని మహాస భను విజయవంతం చేయాలని కార్యదర్శులు వీఎస్ నారా యణ, కురుమయ్య ప్రకటనలో కోరారు.

అర్హులకు మొండి చెయ్యి

- *ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపులో అధికార పార్టీ నాయకుల హవా*
- *ప్రేక్షక ప్రాతలో అధికారులు*

జాబితాల్లో పేరు తొలగించిన గంగపురం జంగమ్మ ఇళ్లు

ఊర్కొండ, జూన్ 22 : గూడు లేని నిరు పేదలకు ఇంది రమ్మ ఇండ్ల కేటా యించి వారి సొంతింటి కల నెరవేరుస్తా మంటూ ప్రచార ఆర్భాటం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వ పని తీరు క్షేత్రస్థాయిలో భిన్నంగా ఉన్నది. ఎలాంటి ఆవకతవ కలు లేకుండా ప్రత్యేక యాప్ ద్వారా మార్గదర్శకాలు రూపొందించి అర్హులకు మా త్రమే ఇండ్ల కేటా యింపులు చేస్తా మన్నా అధికార పార్టీ నాయకుల మాట లు వాస్తవానికి దూరంలో ఉన్నాయి. నిజ మైన పేదలను విస్మరించి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకే ఇండ్లను కేటాయిస్తు న్నారని పెద్ద ఎత్తున ఆరోప ణలు వినిపి స్తున్నాయి.. ఊర్కొండ మండలంలోని పలు గ్రామాల్లో జరిపిన ఇందిరమ్మ ఇండ్ల కేటా యింపులే ఇందుకు నిదర్శ నంగా నిలుస్తున్నాయి. నిరుపేదలకే ప్రథమ ప్రాధాన్యత కల్పిస్తున్నామని, ఇందులో అధికారులు ఎవరైనా ఆత్యుత్సాహం ప్రదర్శిస్తే వారిపై చర్యలు తీసుకు ం టామని ఏకంగా ఎమ్మెల్యే అనిరు ధ్‌రెడ్డి ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాల పంపిణీ సభలో ప్రక టిం చారు. కానీ మండలంలోని ఊర్కొండపేట, గ్రామ పంచాయతీ పరిధిలోని బుడగ జంగాల బస్తీలో భార్య చని పోయి ఇద్దరు పిల్లలతో గుడిసెలో నివాసముం టున్నా వ్యక్తికి ఈ జాబితాల్లో పేరు దక్కక పోవడం ప్రస్తుతం సామాజిక మ ధ్యమాల్లో వైరల్ అవుతున్నది. మరికొన్ని గ్రామాల్లో కాం గ్రెస్ పార్టీ సాను భూతిపరులకు పెద్దమొత్తంలో ఇండ్ల కేటా యింపులు జరగగా.. మరి కొన్ని గ్రామాల్లో నాయకులే తమకు సంబంధిం చిన వారికి ఇండ్ల కేటా యింపులో పేర్లు వచ్చేటట్లు ఒత్తి ళ్లు తెచ్చారని వినికిడి. మరికొన్ని గ్రామాల్లో ఇందిరమ్మ కమిటీలు ఎంపిక చేసిన పేర్లు సైతం జాబితా విడుదలయ్యే సరికి కనిపంచక పోవడంతో వారిని కూడా విస్మయానికి గురి చేశాయని వినికిడి. మొత్తం మీద పేదల పేరిట ప్రవేశపెట్టిన ఈ పథకంలో కేవలం అధికార పార్టీకి జీ హుజూర్ అన్న వారికి మాత్రమే జాబితాల్లో పేర్లు వచ్చా యని, ఈ ఎంపికలో అధికారుల పాత్ర నామమాత్రంగా ఉందని తెలిపో యింది.

ఆపదలో ఉన్న వారికి అండగా నిలుస్తా

- బీఆర్ఎస్ జిల్లా నాయకుడు శేఖర్

ఆర్థిక సాయం అందజేస్తున్న శేఖర్

వెల్దండ, జూన్ 22: ఆపదలో ఉన్న వారికి అండగా నిలిచేందుకు కృషి చేస్తానని కుప్పగండ్ల మాజీ సర్పంచ్, బీఆర్ఎస్ జిల్లా నాయకుడు శేఖర్ ముదిరాజ్ అన్నారు. మండలంలోని కుప్పగండ్ల పంచాయతీ గొల్లోనిపల్లిలో దుబ్బరాములు అనారోగ్యంతో మృతి చెందాడు. దీంతో బాధిత కుటుంబాన్ని ఆయన పరామర్శించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియపర్చి, ఓదార్చారు. అనంతరం ఆర్థిక సాయంగా రూ.4వేలు అందజేశారు. ఆయనతోపాటు మాజీ ఎంపీటీసీ బాలకిష్టయ్యగౌడ్, వెంకటయ్యగౌడ్, కృష్ణయ్యగౌడ్, నాగయ్యగౌడ్, బీఆర్ఎస్ నాయకులు దశరథం, శ్రీను, దేవయ్య, గెల్వయ్య, హుస్సేన్, బాలరాజు, అయ్యన్న తదితరులు ఉన్నారు.

రాజ్‌భవన్ ముట్టడిని విజయవంతం చేయాలి

నాగర్‌కర్నూల్, జూన్ 22: ఆపరేషన్ కగార్‌ను ఆపి వేయాలని ఈ నెల 23న ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో నిర్వ హిస్తున్న చలో రా జ్‌భవన్ ముట్టడిని విజయవంతం చేయాలని ఏఐవైఎఫ్ జిల్లా అధ్య క్షుడు దేశమోని ఆంజ నేయులు కోరారు. ఈ సందర్భంగా ఆదివారం తెలక పల్లి మండలంలో చలో రాజ్‌భవన్ ముట్టడికి సంబం ధించిన పోస్టర్లను ఆవిష్కరిం చారు. అనంతరం మాట్లా డుతూ దేశ సంపదను కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టేం దుకు మావో యిస్టుల్లో అమాయకులైన గిరిజనులపై క్రూరంగా దాడులు జరిపి భయానక నరమేధానికి తెర లేపుతున్నారన్నారు. కేంద్ర ప్రభుత్వం మావో యిస్టుల తో చర్చలు జరపాలన్నారు. ఇటీవల కేంద్ర ప్రభుత్వం జరిపిన దాడు లు, క్రూరంగా మావో యిస్టుల హత్య లపై సుప్రీం కోర్టు న్యాయ మూర్తితో నిష్పక్షపాతంగా విచారణ చేప ట్టాలని డిమాండ్ చేశారు. శాంతిభద్రతల సమస్యగా పేర్కొం టూ బూటకపు ఎన్ కౌంటర్లను చేస్తు న్నదన్నారు. కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి వేనేపల్లి రవీందర్, నాయకులు పరమేశ్వర్, బాలకిష్ట, రాములు, వినయ్ పాల్గొన్నారు.

బాధితులకు న్యాయం చేయాలి

చార కొండ, జూన్ 22: మండలంలోని సిరుసనగం డ్ల సీతారామచంద్రస్వామి ఆలయ భూముల్లో ఇండ్లు కోల్పోయిన నిరుపేదలకు చెందిన 34మంది కుటుం బాలను ప్రభుత్వం న్యాయం చేయాలని బీఆర్ఎస్ మ ండల అధ్య క్షుడు రవీందర్, యూత్ ప్రెసిడెంట్ చండీ శ్వర్‌గౌడ్, నేతలు బొమ్మర మెాని రమేశ్, షేక్ సలీం, బొడ్డుశ్రీశైలం, తన్నీరు రామకృష్ణ, మహేశ్‌గౌడ్ ఆది వారం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాధితులకు ఏలాంటి ప్రత్యామ్నాయం చూపడకుం డానే ఇండ్లను కూల్చేసి రోడ్డున పడేశారని చెప్పారు. ప్రభుత్వం స్పందించి ఇండ్లు కోల్పోయిన బాధితులకు అన్ని విధాలుగా ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

నవోదయ సీటు సాధించిన గోపిచంద్

గోపిచంద్

తాడూరు, జూన్ 22: మండ లంలోని పాపగల్ ప్రాథమిక పాఠశాలలో గోపిచంద్ ఐదోతర గతి చదువుతున్నాడు. ఇటీవల జరిగిన నవోదయ ఎంట్రెన్స్ పరీ క్షలో ఉత్తమ ప్రతిభ కనబర్చ డంతో వట్టెం నవోదయ విద్యా లయంలో సీటు సాధించాడు. దీంతో పాఠశాల ఉపాధ్యా యులు, తల్లిదండ్రులు, గ్రా మస్తులు గోపిచంద్‌కు అభినందనలు తెలిపారు.

ఆర్థికసాయం అందజేత

చార కొండ, జూన్ 22: మండల కేంద్రానికి చెందిన గంటి రామకృష్ణ ఇటీవల అనా రోగ్యంతో బాధపడుతూ ఆదివారం మృతి చెందాడు. విషయం తెలుసుకున్న శివకుమార్ ఫౌండేషన్ చైర్‌పర్సన్ లావణ్య బాధిత కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు. అనంతరం బాధిత కుటుంబాన్ని రూ. 10వేలు ఆర్థికసాయం అం దజేశారు. పరామర్శిం చినవారిలో నాయకులు రఘు, కొండల్ తదితరులు ఉన్నారు.

ముస్లిం మైనార్టీలకు పార్టీ పదవులు కల్పించాలి

అచ్చంపేట, జూన్ 22: కాంగ్రెస్ పార్టీ ముస్లిం మైనా ర్టీలకు పార్టీ పద వులు ఇవ్వడం లేదని, ఈసారి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా ముస్లిం మైనార్టీలకు కేటా యించాలని జిల్లా కాంగ్రెస్ మైనార్టీ సెల్ ఉపా ధ్య క్షుడు, ఐఎన్ టీయూసీ నియోజకవర్గ అధ్య క్షుడు మహబూబ్ ఆలీ ప్రకటనలో తెలిపారు. కాంగ్రెస్‌లో ఉన్నత మైన ప ద వులు మైనా ర్టీలకు ఎక్కడ కేటాయించడం లేదని, రా ష్ట్రస్థాయి, జిల్లా స్థాయిలో పదవులు ఇవ్వాలని కోరారు.

గుంతలమయంగా రోడ్డు

పెద్దకొత్తపల్లి, జూన్ 22: మండల కేంద్రంలో గుంతల మయంగా మారిన రోడ్లకు మరమ్మతు చేయకపోవడంతో మండల ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొం టున్నారు. దెబ్బ తిన్న రోడ్లకు మరమ్మతులు చేపట్టాలని ఎన్నో సార్లు ప్రజా సంఘాల నాయకులు, అధికారుల దృష్టికి తీసు కొచ్చిన ఫలితం లేకుండా పోయిందని సంబం ధిత అధికారులపై విమర్శలు చేస్తున్నారు. నిత్యం రద్దుగా ఉండే మండల కేంద్రంలో అంతర్గత రోడ్ల నిర్మాణం అధ్వానంగా మారింది. దీంతో వర్షాలు పచ్చిన ప్రతిసారి వాహనదా రులు అదుపు తప్పి ప్రమా దాల బారిన పడుతున్నారు. ముఖ్యంగా నాయి నోనిపల్లి మైసమ్మ వెళ్లే దారితో పాటు, దేవునితిర్మాల పుల్ గ్రామానికి వెళ్లే రోడ్డుపై కూడా మ రమ్మతు చేపట్టాల్సిన అవ సరం ఉంది. డ్రైనేజీ కోసం తీసిన గుంతలను కూడా మర మ్మతు చేయకుండా అలాగే వదిలి వేశారు. వెంటనే అధికా రులు స్పందించి రోడ్లకు మర మ్మతులు చేప ట్టాలని మండల ప్రజలు, ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేస్తున్నారు.

అవస్థలు పడుతున్నాం..

అంతర్గత రోడ్లతో ఇబ్బందులు పడుతున్నాం. గుంతల పడిన రోడ్లపై వర్షాకాలంలో నీరు చేరడంతో గుంతలు కనపడకపోవడంతో ప్రమాదాల బారిన పడుతున్నాం. ఇప్పటికైనా సంబంధిత అధికారులు జోక్యం చేసుకొని రోడ్లకు మరమ్మతు చేపట్టాలి.

– నర్సింహ, పెద్దకొత్తపల్లి